# అధ్యాయము 11

# జనాంగ విస్తరణ

11వ అధ్యాయము మొదటి భాగము బాబెలు గోపురమును గూర్చిన కథను చెప్తుంది. జలప్రళయము తరువాత, గర్విష్టులైన మనషులు తమకు పేరును తెచ్చుకోవాలని ఒక గొపురమును కట్టుటకు ప్రయత్నించారు (11:1-4). అయినను, దేవుడు వారి భాషలు తారుమారు చేసి భూమియందంతట వ్యాపించులాగున చేసి తమ ప్రణాళికలను అడ్డుకున్నాడు (11:5–9). ఈ అధ్యాయము యొక్క రెండవ భాగము షేము వంశావళిని ప్రస్తావించి, తెరహు మరియు అతని ముగ్గురు కుమారుల పేరుల యొద్దకు చేరుకుంది (11:10–32). భూమి మీదికి కృపను విస్తరింపచేయుటకు దేవుడు ఎన్నుకున్న ఆ కుమారులలో అబ్రాహాము ఒకడు.

## ప్రతిష్టను పొందుటకు గొప్ప గోపురమును నిర్మించుట (11:1–4)

**[1]భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. [2]వారు తూర్పున ప్రయాణమై పోవుచుండగా షీనారు దేశమందొక మైదానము వారికి కనబడెను. అక్కడ వారు నివసించి [3]మనము ఇటికలు చేసి బాగుగా కాల్చుదము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి. రాళ్లకు ప్రతిగా ఇటికలును, అడుసునకు ప్రతిగా మట్టికీలును వారికుండెను. [4]మరియు వారు–మనము భూమియందంతట చెదిరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందము రండని మాటలాడుకొనగా.**

ఈ కథనము యొక్క నిర్మాణము, శైలి, భాష మరియు పద ప్రయోగము ప్రకారము బాబెలు గోపురమును గూర్చిన కథనము కథ చెప్పే విధానంలో ఒక కలికితురాయిగా ఉంది. నోవహు మరియు జలప్రళయమును గూర్చిన కథ వలె కాకుండా, బాబెలు గోపురమును గూర్చిన కథనమును పోలిన ప్రాచీన పశ్చిమ ఆసియాలోని ఎటువంటి మూల గ్రంథము కనుగొనబడలేదు. అతి సమీప సమాంతర గ్రంథము ఏమనగా ఎనుమా ఎలిష్ లేదా సృష్టిని గూర్చిన పురాణము అనబడే మెసొపొతమియా మూల గ్రంథము. అది దేవుళ్లు బబులోను

పట్టణమును, మరియు దేవుళ్లకు రాజైన మార్దుకు సింహాసనమును కలిగి ఉన్న దేవాలయపు గోపురమును ("దిమ్మ–గోపురము," లేదా జిగ్గురట్) నిర్మించుటను గూర్చి మాట్లాడుతుంది. ఇది దేవుళ్లు వేడుక చేసుకొనుటకు వీలుగా ఉండే "పరిశుద్ధ స్థలము" వలె పరలోకమంత ఎత్తుగా నిర్మించబడినట్లుగా ఉండియుంటుంది. ఇందులో పండుగ పరమైన పానమును విందును మరియు నూతన వత్సరపు పండుగలో తీసుకునే విరామము అన్నియు ఉండేవి.[1]

వీటికి తోడు, మనుషులందరూ ఒకే భాష మాట్లాడిన లేదా మాట్లాడే ఒక సమయమును గూర్చి సుమేరియన్ల మూల గ్రంథం[2] ఒకటి ప్రస్తావిస్తుంది. అయితే, మానవాళి అందరికి చెందిన ఒకే భాష అనే అనుభవము మకమకలాడే గతముకు చెందినదా లేదా సుదూర భవిష్యత్తులో కలుగుతుందని ముందుగానే గ్రహించబడేదా అనేదానిపై ఏకాభిప్రాయము లేదు. ఈ సుమేరియన్ నివేదికను విశదము చేసే దానిమీద ఆధారపడి, ఈ భాషలలో ఉన్న బహుళత్వము రెండు పెద్ద దేవతలైన ఎన్లిల్ మరియు ఎంకికు మధ్యనున్న వైరం యొక్క ఫలితమైనా అయిఉండవచ్చు లేదా గొప్ప దేవుడైన ఎన్లిల్3ను ఆరాధించుటను మనుష్యులు నిరోధించుట వలన దేవుళ్లు బాధపడుట వలనైనా జరిగి ఉండవచ్చు.[3]

బైబిల్ వివరణను బట్టి చూస్తే ఈ రెండు గ్రంథలు చాలా వ్యత్యాసముగా ఉన్నాయి. బబులోను కథ ఒకటి చెప్తుంది, ఒక సంవత్సరము పాటు దేవుళ్లు ఇటుకలను చేసి ఆ తరువాత వారు వేడుక చేసుకొని విశ్రాంతించుటకు గాను ఒక గోపురమును కట్టారని చెప్తుంది. ఆదికాండములో, మానవులు ఇటుకలను తయారు చేసి సమైక్యతను ఏర్పరచుకుని తమకొరకు గొప్ప పేరును చేసుకొనుటకుగాను ఒక వృధా ప్రయత్నంలో గోపురమును నిర్మించారని స్పష్టమౌతుంది. ఈ గోపురమును గూర్చిన కథనము స్పష్టంగా దేవునికిని మరియు మానవునికిని మధ్యనున్న అగాధమును పూడ్చి వారిని హెచ్చించుకొని బహుశా తమను కాపాడుకొనుటకు వారు చేసిన ఒక ప్రయత్నముగా ఉంది. అంతేకాక, ఈ భాషల యొక్క బహుళత్వము దేవుళ్ళ మధ్య నేలకున్న పోటీ వలన కలిగినదిగాక ఒకే నిజ దేవుని నుండి వచ్చిన తీర్పుగా ఆదికాండము ద్వారా మనకు స్పష్టమౌతుంది. మానవుని అహంకారమునకు మరియు గర్వమునకు, అలాగే జలప్రళయము తరువాత విస్తరించి భూమిని నింపమని ఇవ్వబడిన దైవిక నిబంధనను (9:1, 7) అనుసరించుటకు మానవులు నిరాకరించుటవలన వచ్చిన దైవికమైన శిక్ష ఈ భాషల తారుమారు.

**వచనము 1. ఈ అధ్యాయము భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను** అను వాక్యముతో మొదలౌతుంది; అయినను, మానవాళి వివిధ భాషలను మాట్లాడారని 10వ అధ్యాయము ముమ్మారు చెప్తుంది (10:5, 20, 31). మనము మునుపు గ్రహించినట్లుగా, యాపెతు, హాము మరియు షేముల యొక్క వంశావళులు చాలా కుదించినవిగా ఉన్నాయి గాని సమగ్రముగా

లేవు. యాపెతు మరియు హాము యొక్క వంశములు మూడు మరియు నాలుగు తరుములుగా మాత్రమే జాడ తెయబదినవి, కాగా షేము యొక్క సంతానము ఆరు తరుములుగా జాడ తీయబడ్డారు.

మొదటి రెండు వంశావళుల ముగింపులో సారంశ వివరణలు షేము యొక్క వంశావళి ముగింపులో సారంశ వివరణల మాదిరిగానే అర్థం చేసుకోవాలి. తరువాత వంశావళి చెప్తుంది పెలెగు కాలములోనే "భూమి విభాగములుగా విభాగింపబడెను" (10:25). ఈ వాక్యము బాబెలు గోపురము ఉదంతము తరువాత భూదిక్కులలో వ్యాపించిన మానవాళిని గూర్చి మాట్లాడుతుంది. రచయిత తన వివరణ "వారి వారి వంశముల ప్రకారము" మరియు "తమ తమ భాషల" ప్రకారముగా ఉన్నదని చెప్పిన మాట ద్వారా తన కథనమును ముగించే ముందు పెలెగును దాటి షేము వంశావళిలోని మరికొన్ని పేరులను ఇస్తున్నాడు (10:20, 31).

యాపెతు మరియు హాము యొక్క సంతానమువారు ఖచ్చితముగా ఏ కాలములో వివిధ భాషలను మాట్లాడారో దానిని గూర్చిన సమయక్రమ నివేదికను ఇవ్వడం రచయిత ఉద్దేశ్యం కాదని మనకు స్పష్టమౌతుంది. ఇవ్వబడిన వంశావళి ముగింపులో—చాలా వంశావళులు పొందుపరచ బడినవి అనుకోండి—నోవహు కుమారులయొక్క సంతానము వంశము లుగా, భాషలుగా, దేశములుగా, జాతులుగా విభజింపబడిరని రచయిత ముగించాడు. నిర్ణీత విధానములో నోవహు కుమారులయొక్క వంశములను జాడతీయడం ముగించిన తరువాత, బైబిల్ కథను కొనసాగించుటకు రచయిత సిద్ధమయ్యాడు.

**వచనము 2**. జలప్రళయము తరువాత, నోవహు వృద్ధిచెందిన కొలదీ, **వారు తూర్పున ప్రయాణమై పోయెను**. "తూర్పు" అనే పదము (מִקֶּדֶם, *miqqedem*) చాలా విధాలుగా అనువదించబడింది: "తూర్పు దిశగా" (NJB), "తూర్పునకు" (NLT), "తూర్పు నుండి" (KJV; NRSV; ESV), మరియు "తూర్పులో" (NAB; NEB; REB). ఈ వాక్యభాగములో ఈ పదము యొక్క ఖచ్చితమైన అర్థమును తెలుసుకొనుటలో ఎదురయ్యే సమస్యను NIV ఉదాహరిస్తుంది: ఈ వాక్యాన్ని "తూర్పున," అని అనువదించి "తూర్పు నుండి" మరియు "తూర్పులో" అనే ప్రత్యమ్నాయ అనువాదాలను సాధ్యముగా సూచనలలో ఇస్తుంది. "తూర్పున" లేదా "తూర్పు దిశగా" అనే అనువాదము ఆదికాండము 13:11లో, లోతు కనాను మధ్యనున్న కొండల ప్రాంతాన్ని విడచి సొదోము వైపు "తూర్పుగా ప్రయాణము చేసెను" అని చెప్పబడినప్పుడు, ప్రయోగించిన ఇదే హెబ్రీ పదమునకు దగ్గరగా ఉంది.[4]

ఇంకా, ఇదే మిక్కిలి సాధ్యమయ్యే వివరణ ఎందుకనగా **షీనారు దేశము** బబులోనియ (లేదా బబులోను[5]) దేశమునకు ఉన్న ఇంకొక పేరు. అది ఓడ నిలిచిన అరరాతు కొండకు దక్షిణ భాగాన ఉంది. ఆ ప్రదేశము నుండి నోవహు యొక్క కుటుంబము గొప్ప మెసొపొతమియా లోయలోనికి ప్రయాణించింది. వారు

స్పష్టంగా తూర్పుదిశగా (ఆగ్నేయంగా) బబులోను ప్రాంతమునకు వెళ్ళి ఆ మైదానములో స్థిరపడ్డారు. రచయిత దృక్పథంలో, కనాను దేశములో లేదా కనాను దేశమునకు దగ్గరలో వ్రాస్తూ, నోవహు కుటుంబము స్థిరపడిన షీనారు ప్రదేశమంతయు తూర్పున ఉంది.

**వచనము 3**. ప్రజలు తమ నిర్మాణ పథకమును ప్రణాళిక చేస్తుండగా ఈ వచనము వారిని గూర్చిన చర్చను సమర్పిస్తుంది. రాళ్ళు చాలా తక్కువగా ఉండే దేశములో, **ఇటికలను** చేసి వాటిని దృఢముగా చేయుటకుగాను **కాల్చుకొందము** (లేదా "అగ్ని") రండని ఒకరినొకరు ప్రోత్సహించుకున్నారు. అడుసునకు ప్రతిగా మట్టికీలు [లేదా "తారు"] వారు ఉపయోగించారు ఎందుకంటే అది టైగ్రిస్–యూఫ్రటీసు పరీవాహక లోయలో ఇది ఎక్కువగా లభ్యమౌతుంది. వారు కాల్చబడిన "ఇటికలను" రాళ్ళ వలె వారు ప్రయోగించారని ఈ వాక్యభాగం తెలుపుతుంది. ప్రాచీన సమీప తూర్పులోని ఒండ్రు లోయలలో ఇండ్లు మరియు ఇతర సొంత భావనముల నిర్మాణము కొరకు ఉపయోగించే సాధారణ సూర్య ప్రతాప ఇటుకల కంటే కూడా ఇవి చాల మన్నిక కలిగినవి.

**వచనము 4**. ఇంకా, ప్రజలందరూ ఒకరినొకరు **ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొనే పథకములోవారితో పూనుకొనవలసినదిగా** ప్రోత్సహించుకున్నారు. ఈ నిర్మాణ పథకము చాలా పెద్దదిగా, తమ మీదికి దండెత్తి వచ్చే శత్రువుల నుండి వారికి రక్షణ ఇచ్చు ప్రాకారములు గల ఒక పట్టణపు గోపురముగా ఉండులాగున వివరించబడింది. "గోపురమునకు" (מִגְדָּל, *migdal*) హెబ్రీ పదము తరువాత కాలంలో ఈ విధంగానే ఉపయోగించబడింది (న్యాయాధి. 8:9, 17; 9:46–52; కీర్తనలు 48:12; 61:3; యెహెజ్కేలు 26:4, 9). మనకు తెలిసినంత వరకు నోవహు యొక్క సంతానమంతయు కూడా ఈ పథకములో నిమగ్నులయ్యారు. జలప్రళయము తరువాత ఎటువంటి జాతి ప్రజలు ఉనికిలో లేరు గనుక, నోవహు యొక్క పరివార జనాంగము వారు తమకొరకు రక్షణ కవచముగా మాత్రం ఒక గోపురమును కట్టుకొనునట్లు లేరు.

బాబెలు గోపురము అనునది పురాతన బబులోను జిగ్గురట్, అంటే మెట్లు కలిగిన ఒక పిరమిడ్ లాంటి నిర్మాణము. ప్రాచీన ఐగుప్తులో ఉన్న అనేక పిరమిడ్ల వలె అది ఒక సమాధి కాదు. అది రుజువుపూర్వకముగా ఒక దేవాలయము. మెసొపొతమియాలోని ప్రజలు ఈ పిరమిడ్లను ఆకాశమును మరియు భూమిని కలిపే ఒక బంధముగా చూసేవారు. నూతన వత్సర దినమున దేవాలయమునకున్న మెట్ల పైకి వెళ్ళి ముఖ్య దేవుని చేతిని కరచాలనం చేయుట ద్వారా, ఆ పట్టణము యొక్క రాజు సమాధానమును, సమృద్ధిని మరియు రాబోయే సంవత్సరము కొరకు తన రాజ్యమునకు కావాల్సిన ఆశీర్వాదాలను సంపాదించుకొనునట్లుగా ఆలోచించే వారు.

బబులోనులో ఉన్నటువంటి జిగ్గురట్ అనునది నిజముగానే ఒక పెద్ద నిర్మాణమని పూర్వ నివేదికలు తెలియజేస్తున్నవి. క్రీ.పూ. ఐదవ శతాబ్దమునకు చెందిన హెరోడోటస్ అనే చరిత్రకారుడు ఈ గోపురములకు ఎనిమిది దశలు ఉన్నట్లుగా చెప్తున్నాడు.[6] దాని ఎత్తు దరిదాపుగా రెండు నుండి మూడు వందల అడుగులు ఉన్నట్లుగా అంచనా. ఇటువంటి ఊహాగానాలు మనకు అతిశయోక్తులుగా అనిపించవచ్చు; కాని తరువాత దేవాలయ గోపురములు అట్టి గొప్ప ఎత్తును చేరుకున్నాయి అంటే, బాబెలు గోపురమనే ఆ అసలు గోపురము దానికి నిజముగానే ఒక పూర్వగామిగా ఉంది. నిజానికి, బైబిల్ కథనములలో పరిమాణము అంత గొప్ప విషయము కాదుగాని; ఆ గోపురము కట్టుటలో ఉన్న ఉద్దేశము ఈ పాఠ్యాంశ రచయితకు ప్రాముఖ్యం. ప్రజలు దేవుని చమత్కారముగా కల్పించుకోవాలని అనుకోవడమే కాదుగాని, **వారికొరకు పేరు సంపాదించుకొనవలెనని**, తద్వారా భూమియందంతట చెదిరిపోకుండ ఉండవలెనని వారు అనుకున్నారు.

మరియొక సారి, ఈ గొప్ప భవన నిర్మాణ పథకమును పూర్తిచేసి వారి కొరకు ఒక "పేరును" (లేదా ప్రతిష్టను[7]) చేసుకొనుట ప్రయత్నించుటలో ప్రధాన ప్రేరణ ఇచ్చింది వారి గర్వమే. ఆకాశమునకును భూమికిని మధ్యనున్న అగాధమునకు వారధి ఏర్పాటు చేసి మరియు వారి క్రియల ద్వారా దేవుని మెప్పించి వారి సొంత రక్షణ మరియు ఆశీర్వాదములను ఖచ్చితముగా పొందగలరని వారు నమ్మినట్లు స్పష్టమౌతుంది.

ఆ ప్రాచీన సమాజములో అనైఖ్యత అనే బీజములు అప్పటికే ఉన్నాయి; ఈ ఆసాధారణ కార్యమును సాధించుట అనునది ప్రజలుగా వారిని కలిపే ఒక జిగురుగా పనిచేస్తుందని బహుశా వారు అలోచించి ఉంటారు. తన ప్రజలలో దేవుడు నిజమైన ఐఖ్యతను కోరుకుంటున్నాడు అనేది వాస్తవముగా ఉండగా, నోవహు కుమారులను అట్టి నిర్మాణ పథకము చేపట్టి కలిసి ఉండి ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని మాత్రం ఆయన ఖచ్చితంగా ఆశించలేదు. ఆకాశమునకు మరియు భూమికి సార్వభౌమ అధికారము కలిగిన దేవునిగా, మనుషుల హృదయములు చెడు చేయుటకు సంకల్పిస్తాయి (6:5) అని ఆయనకు తెలుసు. ఈ ప్రజలు ఆయనకు తిరుగుబాటులో ఉన్నారు, ఎందుకంటే వీరు జలప్రళయము తరువాత దేవుడిచ్చిన ఆజ్ఞ యొక్క రెండవ భాగమును—"మీరు ఫలించి విస్తరించి భూమిని నింపుడి" (9:1)—ఒకే పట్టణములో స్థిరపడుట ద్వారా ప్రతిఘటించుటకు ప్రయత్నించారు.

## మానవుని గర్వానికి దేవుని యొక్క శిక్ష (11:5–9)

**5 యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగి**

**వచ్చెను. [6]అప్పుడు యెహోవా—ఇదిగో జనము ఒక్కటే; వారికందరికి భాష ఒక్కటే; వారు ఈ పని ఆరంభించి యున్నారు. ఇకమీదట వారు చేయు దలచు ఏపని యైనను చేయకుండ వారికి ఆటంకమేమియు నుండదు. [7]గనుక మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను. [8]ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమియందంతట వారిని చెదరగొట్టెను గనుక వారు ఆ పట్టణమును కట్టుట మానిరి. [9]దానికి బాబెలు అను పేరు పెట్టిరి; ఎందుకనగా అక్కడ భూజనులందరి భాషను తారుమారు చేసెను. అక్కడ నుండి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను.**

**వచనము 5.** ఈ వచనము ఈ సంఘటనను క్రొత్త మలుపులోనికి తీసుకువెళ్తుంది. ఈ సన్నివేశం భూమి నుండి పరలోకానికి మారుతుంది, మరియు ఇక్కడ ఉన్న భాష వ్యంగ్యాత్మకమైనది మరియు అక్షరార్థము కాదు. ఈ సంఘటన **యెహోవా మానవులచేత నిర్మించబడిన పట్టణము మరియు గోపురములను చూచుటకు క్రిందికి దిగి రావటాన్ని వివరిస్తున్నది. ఈ ప్రతిపాదనను సాహిత్యానుసారముగా** చూడలేము, ఎందుకనగా దేవుడు కాలమునకు మరియు స్థలమునకు అతీతుడు (కీర్తనలు 139:7–12). మనుష్యుల యొక్క క్రియలను అయన బాగుగా ఎరిగినవాడు (సామెతలు 15:3, యిర్మీయా 23:24, హెబ్రీ 4:13). బబులోను పట్టణపు మనుష్యులు ఆకాశమునంటే ఒక గొప్ప గోపురమును నిర్మించుటకు పూనుకొనిరి, కానీ వీరి పని దేవుని యొక్క దృష్టికి చాలా అల్పమైనదిగా అగుపడెను, ఏలయనగా చిత్రాత్మక భాషలో దేవుడే స్వయముగా అ కట్టడమును "చూచుటకు" భూమిపైకి "దిగి వచ్చెను".

**వచనము 6**. దేవుడు తన హృదయలోచనను తెలియచేస్తూ ఈలాగు పలికెను, **ఇదిగో జనము ఒక్కటే, వారికందరికీ భాష ఒక్కటే. వారు చేయనారంభించినదానిని ఆయన చూసెను**. ఒకవేళ దేవుడు ఈ లక్ష్యమును పూర్తిచేయుటకు వారిని అనుమతించినయెడల వారికి ఈ భూమిపై ఇక **అసాధ్యమైనదంటు ఏదీ ఉండదు** అను విషయము మనము తెలుసుకొందుము. దేవుడు మానవుని యొక్క బలము మరియు జ్ఞానమును చూచి భయపడువాడని కాదు గాని, తన బిడ్డల పట్ల ఒక ప్రేమగల తండ్రిగా ప్రస్తుత మరియు భవిష్యత్తు కాలములకు వుండాలని ఆశ కలిగి ఉన్నాడని మనకు తెలియును. ఒక వేళ దేవుడు ఆ ప్రజలను తాము కోరిన దురహంకార మార్గములలో పోనిచ్చినయెడల వారు జలప్రళయములో నశించిన తమ పితరుల వలె నసించిపోదురనునది దేవునికి ముందే తెలియును. ఈ సంఘటనలోని దేవుని మాటలు ఏదేను తోటలో దేవుడు పలికిన మాటలు వలె, "ఆదాము మనలో ఒకని వంటివాడు ఆయెను. కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యి చాచి జీవ వృక్ష

ఫలములు కుడ తీసుకొని తిని నిరంతరం జీవించును అనెను" (3:22). ఈ శాపగ్రస్తమైన భూమిపై నిరంతరము పాపిగా జీవించుట అనేది నిత్య నరకమును ఎల్లప్పుడూ అనుభవించడమే. కాని జాలి కనికరములు గల దేవుడు మానవుని యొక్క దిశ దశలను మార్చగోరెను.

**వచనములు 7, 8. మనము దిగి పోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండా అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండి** అని దేవుడు పలికిన మాట "రండి మనకొరకు ఒక పట్టణమును, ఒక గోపురమును కట్టుకొనుదము రండి" (11:4) అని ఇంతకు ముందు కొందరు ప్రజల హెచ్చరికను తిరగబెడుతుంది. ఎదేను తోటలో దేవుడు పలికిన మాట "ఆదాము మనలో ఒకని వంటివాడు ఆయెను" (ఆది. 3:22) అని పలికిన దేవుడు, ఆదాము అవ్వలను ఆ తోట నుండి బయటకు పంపివేసి, కావలిగా కెరుబులను మరియు ఖడ్గ జ్వాలలను జీవ వృక్షమునకు పోవు మార్గమున నిలివబెట్టెను (ఆది. 3:24). ఇక్కడ బహువచన పదమైన "మనము" (3:22), దేవునికిని మరియు కెరూబులకును వర్తించును. దేవుడు కెరూబులతో పాటుగా దేవదుతల సమూహమును సంబోధించుచున్నాడు (1:26, 3:22లపై వ్యాఖ్యలను చూడుము). బాబెలు గోపురమును కట్టు వారిపై రానున్న తీర్పును గమనించి దానిలో పాలుపంచుకొనమని ప్రోత్సహిస్తూ దేవుడు 11:7లో కూడ ఇదే దేవదూతల సభతో మాట్లాడుతుండవచ్చు. వారు మాట్లాడే భాషను తారుమారు చేయుట ద్వారా దేవుడు వారు చేయనారంభించిన పనిని ఆపివేసెను. అందువలన వారు ఆ పనిని ఆపివేసి, పట్టణమును కట్టుట మానివేసి భూమ్యందంతట చెదరిపోయిరి

**వచనము 9**. మాటల వ్యంగ్యము వంటి పదాల ఆటను ఉపయోగిస్తూ రచయిత ఈ కథకు వేదాంత ముగింపును ఇచ్చుచున్నాడు: బబులోను ప్రజలు **బాబెలు** (בָּבֶל, *Babel*) అను పదమునకు "దేవుని యొక్క ద్వారము"[8] అని అర్థమును భావించెడివారు. ఈ సందర్భములో రచయిత "బాబెలు" అను పదమును హెబ్రీ భాషలో అదే ఉచ్చారణ గల మరొక పదము בָּלַל (*balal*) అనగా తారుమారును ఉపయోగించెను.[9] "దేవుని యొక్క ద్వారము"గా భావించిన వారికి ఆ గోపురము "తారుమారు యొక్క ద్వారముగా" దేవునిచే మార్చబడెను. ఈ దేవునికి విరుద్ధమైన ఆలోచనను బట్టి భూమిపై మానవుల భాషలన్నీ తారుమారు చేయబడెను. ప్రాచీన బబులోను ప్రజలు ఇట్టి క్రియ ద్వారా దేవుడు వారిని భుమియందంతట చెదరగొట్టెను.

## షేము యొక్క వంశవృక్షము (11:10–26)

**[10]షేము వంశావళి ఇది. షేము నూరేండ్లుగలవాడై జలప్రవాహము గతించిన రెండేండ్లకు అర్పక్షదును కనెను. [11]షేము అర్పక్షదును కనిన తరువాత**

**ఐదువందలయేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[12]అర్పక్షదు ముప్పది యైదేండ్లు బ్రదికి షేలహును కనెను. [13]అర్పక్షదు షేలహును కనిన తరువాత నాలుగు వందలమూడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[14]షేలహు ముప్పది యేండ్లు బ్రదికి ఏబెరును కనెను. [15]షేలహు ఏబెరును కనిన తరువాత నాలుగు వందల మూడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[16]ఏబెరు ముప్పది నాలుగేండ్లు బ్రదికి పెలెగును కనెను. [17]ఏబెరు పెలెగును కనిన తరువాత నాలుగువందలు ముప్పది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[18]పెలెగు ముప్పది యేండ్లు బ్రదికి రయూను కనెను. [19]పెలెగు రయూను కనిన తరువాత రెండువందల తొమ్మిది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[20]రయూ ముప్పదిరెండేండ్లు బ్రదికి సెరూగును కనెను. [21]రయూ సెరూగును కనిన తరువాత రెండువందల ఏడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[22]సెరూగు ముప్పది యేండ్లు బ్రదికి నాహోరును కనెను. [23]సెరూగు నాహోరును కనిన తరువాత రెండువందల యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[24]నాహోరు ఇరువది తొమ్మిది యేండ్లు బ్రదికి తెరహును కనెను. [25]నాహోరు తెరహును కనిన తరువాత నూటపందొమ్మిది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**[26]తెరహు డెబ్బది యేండ్లు బ్రదికి అబ్రామును నాహోరును హారానును కనెను.**

బబులోను గోపురము యొక్క వృత్తాంతము ఆదికాండము మొదటి భాగానికి ముగింపు కాదు. ఒకవేళ అయినట్లయితే మానవుని యొక్క గర్వానికి, పాపానికి మరియు పతనానికి ఒక చేదు ముగింపును చూచి ఉందుము. కాని, ఈ గ్రంథములోని ముందు అధ్యాయములలో చూచినట్లు దేవుని కృప, తీర్పు మధ్యలో మనకు కనబడును. నోవాహు కుమారులు భూమ్యంతట చేదరగొట్టబడి, వారి భాషలు తారుమారు చేయబడిన తరువాత షేము యొక్క వంశావళి ఒక నిరీక్షణను పుట్టించును. 10వ అధ్యాయములో ఏబెరుకు పుట్టిన ఇద్దరు కుమారులైన పెలెగు, యొక్తానులను గూర్చి వ్రాయబడెను. ఆ తరువాత వచనాలలో ఏబెరుకు పుట్టిన మిగిలిన సంతానమును గూర్చి పేర్కొనబడెను (10:25−31). 11వ అధ్యాయములో ఉన్న వంశావళిలో ఏబెరు అనేకమంది కుమారులను, కుమార్తెలను కలిగియుండెను (11:17) అని మాత్రమే వ్రాయబడెను కాని పెలేగును అతని వారసులను గూర్చి అబ్రాహాము వరకు వ్రాయబడెను (11:16−26). దీని ద్వారా మనము గ్రహించగల విషయమేమనగా మానవులను ఆశీర్వదించాలనే దేవుని ప్రణాళిక ఎన్నడు మార్పు చెందదు. అబ్రాహామును

దేవుడు ఈ భూమిపై అన్ని కుటుంబాలకు ఆశీర్వాదమును ప్రవహింపచేసే ఒక సాధనముగా సిద్ధపరచుకొనెను (12:3).

రాబోవుచున్న కాలములో దేవుని ఏర్పాటు ఏరీతిగా ఉందో తెలియజేయుటకు, 5:3–32 నందు గల షేతు వంశావళి, 11:10–32 గల షేము వంశావళిని (తెరహు యొక్క వంశము కలిపి) సంపూర్తి చేయుచున్నది. 11వ అధ్యాయములో తెరహు కుటుంబము వరకు ఒక్కొక తరమునకు ఒక్క ప్రధానమైన వ్యక్తిని గూర్చి మాత్రమే పెర్కొనబడెను కానీ తెరహును మాత్రము అతని ముగ్గురు కుమారులను అనగా అబ్రాము (లేక అబ్రాహాము), నాహోరు, హారానులు పేర్కొనబడెను. వీరిలో మొదటిగా చెప్పబడిన అబ్రాము ఒక ముఖ్యునిగా మనము చూచెదము.

5 మరియు 10వ అధ్యాయములో మాదిరిగానే "10" మరియు "7" అంకెలు 11వ అధ్యాయములో ప్రధానమైనవిగా కనబడును. ఉదాహరణకు 5వ అధ్యాయములో ఆదాము మొదలుకొని నోవాహు వరకు అతని ముగ్గురు కుమారులైన షేము, హాము మరియు యాపెతు అను వారితో కలిపి 10 మంది పేర్లు కలవు (5:32). నోవాహు జలప్రళయమునకు ముందు యుగము వారికి మరియు తరువాత యుగం వారికి మధ్య ఒక వంతెన లాంటివాడు కాబట్టి, 11వ అధ్యాయములో నోవహుతో ఆరంభించి, అతని కుమారుడైన షేము తరములను తెరహు నుండి లెక్కించుట సమంజసమైనది. ఈ పట్టిక పది తరములు కలిగినదై, తెరహు ముగ్గురు కుమారులతో ముగించబడుతుంది: అబ్రాహాము, నాహోరు, మరియు హారాను (11:26).[10] ఒకవేళ నోవహును జలప్రళయం తరువాత యుగములో లెక్కించనియెడల, అబ్రాహాము షేము నుండి పదవ తరము వాడు మరియు ఆదాము నుండి ఇరవైయావ (10 x 2) తరమువాడు.[11] హెబ్రీయులు ఆవిర్భవించిన ఏబెరు నుండి ఆయన ఏడవవాడు, మరియు ఏబెరు ఆదాము నుండి పద్నాలుగవవాడు (7 x 2).[12]

"7" అను సంఖ్య సంపూర్ణతకు మరియు పరిపూర్ణతకు సాదృశ్యంగా ఉన్నది కాబట్టి, అబ్రాహాము ఏబెరు నుండి ఏడవ వాడు అను సత్యము ఆయన గొప్ప "పేరు"ను పొందియున్నాడనుటకు యాధృచ్చికంగా ఉంది (12:2). దేవుని యొక్క పరిపూర్ణ బహుమానముగా, "ఈ భూమిపై ప్రతీ కుటుంబము" దీవించబడుటకు దేవుని యొక్క ప్రణాళికలో ఒక గొప్ప "పేరు" (ఖ్యాతి) కలిగినవాడుగా అబ్రాహాము వున్నాడు (12:3). విస్వసులందరికీ ఆయన ఆత్మీయ తండ్రిగా ఉండుటకు పిలువబడెను (రోమా. 4:11). ఇదంతయు దేవుని మహిమ కొరకు సంభవించెను. సొంత–ఘనతకు చిహ్నంగా ఒక గోపురమును కట్టుట ద్వారా అహంకారముతో తమ కొరకు "పేరు" (ఖ్యాతి) పొందాలని వెదకిన బాబెలు ప్రజలకు, అబ్రాహామును గూర్చిన ఈ ఆలోచనలు భిన్నంగా ఉన్నాయి (11:1–9). పేరు ప్రతిష్టల కొరకు ప్రయత్నించిన ప్రజల ప్రయత్నము చివరికి రాబోవు తరముల ఎదుట సిగ్గును

తెచ్చెను.

**వచనములు 10, 11**. ఆదికాండము 3:15 నందు స్త్రీకి గల వాగ్దానమును కొనసాగించుటకు నోవాహు యొక్క సంతానమును దేవుడు ఏర్పరిచెను. ఈ విషయము ఆదికాండములో 4 సార్లు చూచెదము. షేము నుండి అబ్రాహాము వరకు గల **తరములు** [תּוֹלְדוֹת, *toledoth*] ఈ అధ్యాయం చివరన వ్రాయబడెను.

**షేము వంద సంవత్సరముల వయస్సు గలవాడై, జలప్రళయమునకు రెండు సంవత్సరముల తరువాత అర్పక్షదునకు తండ్రి ఆయెను**. ఈ ప్రతిపాదన షేము, నోవాహు ముగ్గురు కుమారులలో పెద్దవాడు అని అనుకోను వారికి కొంత సందేహమును కలిగించును (10:21పై వ్యాఖ్యలు చూడండి). ఆది 5:32, 7:6 చదివినప్పుడు, నోవాహు యొక్క పెద్ద కుమారుడు జలప్రళయము వచ్చినప్పుడు ఇంచుమించు 100 సంవత్సర ముల వయస్సు గలవాడని తెలియును. కాని 11:10 ప్రకారం జలప్రళయము ముగింపు సమయానికి షేము యొక్క వయస్సు 98 సం.లు. ఇలాంటి తప్పును ఎలా సమాధానపరచగలం?

ఆది 5:32 నందు, నోవాహు 500 సంవత్సరములు "తరువాత" షేము, హాము, యాపెతు లను కనెను అని మాత్రమె వ్రాయబడెను (NRSV; NIV). ఈ వచనమును ఈ రీతిగా అర్థము చేసుకొనవలెను, ఎట్లనగా–నోవాహునకు 502 సంవత్సరముల వయస్సులో షేము పుట్టెను. నోవాహు యొక్క 602వ సంవత్సరములో అనగా జలప్రళయమునకు రెండు సంవత్సరముల ముందు షేమునకు 100 సంవత్సరముల వయస్సు. అనగా జలప్రళయం సమయానికి షేము వయస్సు 98 సంవత్సరములు (7:6; 8:13 చూడండి).

మరికొన్ని పరిష్కారాలు కూడా కలవు. 11:10 నందు గల 100 సంవత్సరములు ఒక ఉజ్జాయింపు సంఖ్య అయ్యుండవచ్చు. అదే రీతిగా 5:32 నందు గల 500 సంవత్సరములు కూడా అలాగే అర్థము చేసుకొనవలెను. ఒకవేళ ఎవరైనా 5:32 యొక్క శబ్దార్థమును తీసుకొనిన యెడల షేము, హాము, యాపెతులు కవల పిల్లలు అని చెప్పవలెను, అట్లనుటకు ఈ లేఖనములలో ఏ ఆధారము లేదు.[13]

ఇప్పుడు కాలక్రమ ఇబ్బంది లేదు, అయినను ఒకవేళ యాపెతు నోవాహు యొక్క పెద్ద కుమారుడైతే (10:21 వివరణ చూడుము), యాపెతు జలప్రళయం వచ్చు సమయమునకు 100 సంవత్సరములు వయస్సు గలవాడై ఉండును. అప్పుడు జలప్రళయం ముగిసే సమయానికి షేము 98 సంవత్సరముల వయస్సు గలవాడై ఉండవచ్చును. మరొక మాటలో, యాపెతు షేము కంటె రెండు లేక మూడు సంవత్సరాలు పెద్దవాడు. హాము వీరిద్దరి కంటె చిన్నవాడై ఉండును (9:24). ఈ ప్రకారం చదివినయెడల యాపెతు, షేము, హాము అని జనన క్రమము వచ్చును. షేమును మొదట ఉంచు సామాన్య క్రమము కాలక్రమమును గాక వేదంతమును ప్రతిబింబిస్తుంది.

తరువాత, షేము అర్పక్షదునకు కనిన తరువాత 500 సంవత్సరములు బ్రదికి కుమారులను, కుమార్తెలను కనెను. 10:22 నందు అర్పక్షదు షేము యొక్క నలుగురు కుమారులలో మూడవ కుమారుడుగా పెర్కొనబడెను, కాబట్టి వారసత్వము యొక్క ప్రాధాన్యత దేవుని నిర్ణయంపై ఆధారపడి ఉందిగాని, ఎవరు మొదట జన్మించారు అను దాని మీద కాదు. 100 సంవత్సరముల వయస్సులో సంతానమును కని, 600వ సంవత్సరములో మరణించిన షేము ప్రళయమునకు ముందు మరియు తరువాత తరములకు పరివర్తన రూపమును కలిగియుండెను. ఉదాహరణకు 5వ అధ్యాయములో పిల్లలను కనిన వారి వయస్సు ఇంచుమించు 156 సంవత్సరములు కాగా మరణ కాలము ఇంచుమించు 858 సంవత్సరములు. జలప్రళయం తరువాత వారు పిల్లలను కనినప్పటికి వయస్సు సాధారణముగా 43 కాగా, మరణ కాలము 333 సంవత్సరములు.

**వచనములు 12, 13. షెలాహును** కనినప్పుడు **అర్పక్షదు** 35 ఏండ్ల వాడు, మరియు షెలాహు పుట్టిన తరువాత అతడు 403 సంవత్సరములు బ్రదికి, 438 వయస్సు వరకు జీవించాడు(10:24 వివరణ చూడండి). జలప్రళయము తరువాత పితరుల యొక్క కాల వ్యవధులు తగ్గినవి. అర్పక్షదు యొక్క జీవితము (438 సంవత్సరములు) తన తండ్రి షేము (600 సంవత్సరాలు) కన్నా ముప్పావు వంతు అయినది. కొందరు దీనిని మానవుని ఆయుష్షు సుమారుగా 120 సంవత్సరాలు తగ్గింపునకు ఆరంభముగా చూచిరి (6:3 వివరణ చూడండి).

**వచనములు 14, 15. ఏబెరును** కనినప్పటికి **షెలాహు** 30 సంవత్సరముల వయస్సు గలవాడు. షెలాహు 403 అధిక సంవత్సరములు బ్రదికి, 433 వయస్సు వరకు జీవించెను (10:24 వివరణ చూడండి).

**వచనములు 16, 17. పెలెగును** కనినప్పటికి **ఏబెరు** 34 సంవత్సరముల వయస్సు గలవాడు. అతడు 464 వయస్సులో మరణించినప్పటికి 430 అధిక సంవత్సరములు కాలము జీవించెను (10:24 వివరణ చూడండి). యూదులు ఎఏబెరురు నుండి వచ్చిరి, వారి వంశావళి పుస్తకాలలో అతనికి ఎక్కువ ధాన్యత ఇవ్వన్నప్పటికీ, "హెబ్రీ" అను పదము స్పష్టముగా ఈయన నుండే వెలువడినది.

**వచనములు 18, 19. రయూను** కనినప్పటికి **పెలెగు** 30 సంవత్సరముల వయస్సు గలవాడు. అతడు 209 అధిక సంవత్సరములు జీవించెను, ఆయుష్షు మొత్తము 239 యేండ్లు (10:25 వివరణ చూడండి).

పెలెగు మొదలుకొని, షేము యొక్క వంశములో ఉన్నవారి యొక్క ఆయుష్షు మరింత సమూలంగా కుదించబడినది. పెలెగు తన తండ్రి ఎబెరు వయస్సులోని సగం కాలము జీవించెను. ఇతడు ఎబెరు యొక్క వారసులలో ఎన్నికైన వారు మరియు ఎన్నిక కాని వారి మధ్య విభజన చేసాడు. ఈ రెండు వరుసల యొక్క విభజన రక్షణను లేదా వారి యొక్క వ్యక్తిగత వారసుల శిక్షను గుర్తించలేదు, కానీ ఏ వరుస క్రమములో నుండి దేవుడు అబ్రాహామును,

ఇశ్రాయేలును, మరియు చివరికి యేసు క్రీస్తును ఈ లోకములోనికి తీసుకువస్తాడో అది గుర్తిస్తుంది.

**వచనములు 20, 21**. పాత నిబంధనలోని ఈ సందర్భములో మాత్రమే పెలెగు యొక్క కుమారుడు **రయూ** పేర్కొనబడెను, కాని కొందరు ఇతని పేరును "రగూయేలు"తో జతపరుస్తారు. ఎసావు కుమారులలో ఒకడు ఈ పేరును తీసుకొనెను (36:4, 10, 13), మరియు మరియొక "రగూయేలు" మోషే యొక్క మామ (నిర్గమ. 2:18). ఈ పేరునకు అర్థము "దేవుని స్నేహితుడు" అయి ఉండవచ్చు. సెరూగును కనినప్పుడు రయూ 32 యేండ్ల వయస్సు గలవాడు మరియు తరువాత 207 యేండ్లు జీవించెను. తన తండ్రి పెలెగు వలె, మరణించినప్పుడు ఇతని వయస్సు 239 యేండ్లు.

**వచనములు 22, 23**. సెరూగు అను పేరు ఈ వ్యక్తిని పెలెగు యొక్క "వారసునిగా" లేక "యవ్వన కొమ్మ"గా గుర్తించవచ్చు. ఇది హెబ్రీపదమైన שָׂרִיג (*śarig*)తో సంబంధము కలిగి ఉండవచ్చు, దీనికి "చుట్టుకొనిన తీగ" లేదా "చిన్న కొమ్మ" అని అర్థము.[14] హారానుకు "సెరూగు" నూతన–అష్షూరు స్థలమైన సరుగితో అనుసందానించబడి ఉంది, ఇది వాయువ్య మెసొపొతమియలోని పురాతన హారానుకు ముప్పై ఐదు మైళ్లు దూరమున ఉంది.[15] 30వ ఏట, సెరూగు నాహోరును కనెను, మరియు తరువాత అతడు 200 యేండ్లు అధికముగా జీవించెను. మరణించినప్పుడు సెరూగు యొక్క వయస్సు 230.

**వచనములు 24, 25**. **తెరహు** ని కనినప్పుడు **నాహోరు** యొక్క వయస్సు 29 యేండ్లు. ఆ తరువాత మరణించక ముందు అతడు 119 అధిక సంవత్సరములు జీవించెను. అతని ఆయుష్షు మొత్తము 148 యేండ్లు.

**వచనము 26**. ఈ భాగములో చివరిగా పరిచయము చేయబడిన వాడు **తెరహు**. తాను కుమారులను కనినప్పుడు 70 యేండ్ల వయస్సు గలవాడు. తెరహు అబ్రాము, నాహోరు మరియు హారానులకు తండ్రి ఆయెను మరియు అందువలన ఇతడు ఈ ముగ్గురి నుండి వచ్చిన ప్రజలందరి యొక్క పూర్వీకుడు. అతడు 135 అధిక సంవత్సరములు జీవించి తరువాత 205వ ఏట మరణించెను (11:32).

"నాహోరు" అను పేరు అబ్రాహాము యొక్క తాత కలిగియుండెను (11:24) మరియు అబ్రాహాము సహోదరులలో ఒకడు (11:26) కలిగియుండెను. తదుపరి వాడు పితృస్వామ్య కథలలో ముఖ్య పాత్ర పోషించెను (22:20–24; 31:53), మరియు 24:10లో "నాహోరు పట్టణము" పేర్కొనబడినది. అనేక పురాతన మెసొపొతమియ పాఠ్యపుస్తకముల ప్రకారము, చూపబడిన కొందరు ఈ పేరును నాహురు పట్టణముతో కలిపిరి, ఇది హారాను దగ్గరలో కనుగొనబడెను.[16] "నాహోరు పట్టణము" ఆ పేరుతో పిలువబడే పట్టణము అని అర్థము కాకపోవచ్చు, కాని నాహోరు నివసించిన పట్టణము, అది హారాను (11:31; 27:43; 28:10; 29:4).

# తెరహు యొక్క కుటుంబము (11:27–32)

తరువాత విభాగమునకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది ఎందుకనగా 1 నుండి 11 వరకు ఉన్న ప్రాచీన చరిత్ర నుండి 12 నుండి 50 వరకు ఉన్న దేవుడు ఏర్పరచుకొన్న ప్రజలు యొక్క పితరుల చరిత్రకు ఒక పరివర్తనను అందిస్తుంది. నిర్గమకాండము 3:6, 15లో దేవుడు తాను "అబ్రాహాము దేవుడని" మరియు అతని సంతతి యొక్క దేవుడని గుర్తించుకొనిన బైబిలు కథకు కేంద్రమైన అబ్రాము, లేదా అబ్రాహామును గూర్చిన ఉపోద్ఘాతము ఉన్నది. క్రైస్తవులు పోలుచే "అబ్రాహాము కుమారులు"గా పిలువబడిరి (గలతీ.3:7).

## తెరహు యొక్క వంశము (11:27–30)

**[27]తెరహు వంశావళి ఇది; తెరహు అబ్రామును నాహోరును హారానును కనెను. హారాను లోతును కనెను. [28]హారాను తాను పుట్టిన దేశమందలి కల్దీయుల ఊరను పట్టణములో తన తండ్రియైన తెరహు కంటె ముందుగా మృతి బొందెను. [29]అబ్రామును నాహోరును వివాహము చేసికొనిరి. అబ్రాము భార్య పేరు శారాయి; నాహోరు భార్య పేరు మిల్కా, ఆమె మిల్కాకును ఇస్కాకును తండ్రియైన హారాను కుమార్తె. [30]శారాయి గొడ్రాలై యుండెను. ఆమెకు సంతానములేదు.**

**వచనములు 27, 28.** తెరహు యొక్క **వంశావళి** [תּוֹלְדוֹת, *toledoth*] భాగము ఆరు చిన్న వచనములలో ఉంచబడియున్నది (11:27−32). ఆదికాండములో మరల తెరహును గూర్చి చెప్పబడలేదు, మరియు ఆయన ఒకవేళ అబ్రాహాము యొక్క విశ్వాసమును పంచుకొనలేదు. **అబ్రాము, నాహోరు, మరియు హారాను** తెరహు కుమారులుగా నమోదు చేయబడిరి, కానీ పేర్లు పుట్టిన క్రమమును అనుసరించి ఇచ్చియుండకపోవచ్చు. జాబితాలోని అబ్రాహాము యొక్క స్థానము బహుశా తెరహు కుమారులలో మొదట జన్మించాడని కాదు, కానీ అది ఆదికాండము 12:3లో చెప్పబడిన వాగ్దానమును ముందుకు తీసుకుని వెళ్ళినది ఇతని సంతతియే. కాలానుక్రమములో, ఆయన అడుగుజాడలను అనుసరించు విశ్వాసులందరికీ తండ్రి ఆయెను (రోమా. 4:12−16).

అబ్రాహాము సహోదరుడైన, **హారాను, లోతుకు తండ్రి. ఆయన తన తండియైన తెరహు యొక్క సాన్నిధ్యములో కల్దీయుల ఊరను పితరుల ఇంటిలో మరణించెను.** ఇక్కడ మరియు 11:31లో ఊరు పట్టణమునకు సూచనలు నిస్సందేహముగా అర్థించేది ఏమిటంటే అది అర్మేనియాలోని ఉర లేదా ఉత్తర మెసొపొతమియలోని ఉర్ఫాకు విరుద్ధముగా, పెర్షియన్ గల్ఫ్ దగ్గరనున్న ఆగ్నేయ మెసొపొతమియలోని మహా పట్టణము. ఊరు అనునది క్రీ.పూ. మూడవ సహస్రాబ్దిలో మతపరముగా మరియు రాజకీయముగా ప్రాముఖ్యమైన కేంద్రము. దాని యొక్క మహా రాజులలో

ఒకడు చట్ట నియమావళికి మరియు అవశేషాలు ఇప్పటికీ కనబడే క్రీ.పూ. 2100లోని మహా జిగ్గురాట్ నిర్మాణానికి గుర్తింపదగినవాడైన ఊరు–నమ్ము.[17]

"కల్దీయుల" పద సమూహముతో ఊరు గుర్తింపు అనునది ఇతర ప్రదేశాల నుండి పట్టణాన్ని వేరుచేయడానికి ఇదే పేర్లతో ఉపయోగిస్తారు. కల్దీయులు (అష్షూరు *Kaldu*) మొదటిగా సుమారు క్రీ. పూ. 1000, అబ్రాహాము అక్కడి నుండి విడిచిన వెయ్యి సంవత్సరముల తరువాత ప్రాచీన బబులోను ప్రాంతమునకు వచ్చిరి. ఇది వాస్తవమైతే, "కల్దీయుల ఊరు" అను భావము అబ్రాహాము కాలములో లేదా మోషే ఆదికాండమును రాసినప్పుడు ఉపయోగించియుండకపోవచ్చు. ఈ కారణము చేత, "కల్దీయుల యొక్క" అను పదసమూహము పరిశుద్ధాత్మ యొక్క నియంత్రణలోని సంపాదకుని తరువాత కూర్పుగా కనబడుతుంది.

**వచనములు 29, 30. అబ్రాము మరియు నాహోరు** ఊరులో ఉండగానే వివాహము చేసుకొనిరి. **శారాయి** అయిన **అబ్రాము భార్య**, తరువాత తన యొక్క మారుడు చెల్లిగా గుర్తింపబడినది (20:2, 5, 12). **ఆమె గొడ్రాలు. నాహోరు భార్య పేరు మిల్కా.** ఆమె **హారాను కుమార్తె**, ఏమిటంటే నాహోరు తన మేనకోడలను వివాహము చేసుకొనెను.

మోషే చట్టములో మారుడుచెల్లిని వివాహము చేసుకొనుట అనునది నిషేదించబడినది (లేవీ. 18:9; 20:17; ద్వితి. 27:22), కానీ మేనల్లుడు మరియు అత్త మధ్య వివాహము నిషేదించినప్పటికినీ మామయ్య మరియు మేనకోడల వివాహము చేసుకొనుట మధ్య ఏ నిషేదము లేదు (లేవీ. 18:14; 20:20). ఈ రెండు సంబంధాలను గూర్చిన వివిధ అంచనాలకు ఎటువంటి కారణములు ఇవ్వలేదు. కానీ ముందువి అంగీకరించబడేవిగా ఉన్నాయి ఎందుకంటే పురికొల్పే పురుషుడు పాత తరానికి చెందిన వ్యక్తిగా ఉన్నాడు అని కొందరు చెప్తున్నారు.

అబ్రాహాము భార్య యొక్క అసలు పేరు "శారాయి", కానీ అది తరువాత "శారా"గా మార్చబడినది. బహుశా రెండు రకాల పేర్లు "యువరాణి" గా అర్థమిచ్చు שָׂרָה (*śarah*) నుండి వచ్చినది, అయితే "రాణి" అను అర్థమునిచ్చు "మిల్కా" מַלְכָּה (*malkah*) నుండి వచ్చినది. ప్రాచీన మెసపతోమియా యొక్క అకేడియనుల భాషలో, "చంద్రుని దేవుడైన సిన్ యొక్క భార్య సర్రాటు, మరియు అతని కుమార్తె మల్కాటు."[18] "శారాయి" (శారా)మరియు "మిల్కా" అను పేర్లు అన్యమత పురాణాల నుండి తీయబడినది, యెహోషువా యొక్క ప్రకటనైన తెరహు, అబ్రాహాము, మరియు నాహోరు "నది (యూఫ్రటిసు) అద్దరిని నివసించినప్పుడు" "ఇతర దేవతలను పూజించిరి" అనుదానిని బలపరుస్తుంది (యెహో. 24:2). పితరుల కుటుంబము యొక్క ముందు నివాసములైన ఊరు మరియు హారాను అనునవి చంద్ర దైవమైన సిన్ ఆరాధనకు కేంద్రములు. ఇది దేవుడు అబ్రాహామును ఎందుకు పిలిచాడు అను దానిపై కచ్చితముగా ప్రభావము

చూపుతుంది, సాంస్కృతిక, మతపరమైన, మరియు కుటుంబ సంబంధాలను విడిచిపెట్టుట కొరకు, రెండు స్థలములను విడచి కనాను దేశముకు వెళ్లి నూతన ప్రారంభమును చేయుట కొరకు.

## తెరహు కుటుంబము యొక్క వలస (11:31, 32)

**31తెరహు తన కుమారుడగు అబ్రామును, తన కుమారుని కుమారుడు, అనగా హారాను కుమారుడగు లోతును, తన కుమారుడగు అబ్రాము భార్యయయిన శారయి అను తన కోడలిని తీసుకొని కనానుకు వెళ్ళుటకు కల్దీయుల ఊరను పట్టణములో నుండి వారితో కూడా బయలుదేరి హారాను మట్టుకు వచ్చి అక్కడ నివసించిరి. 32తెరహు బ్రదికిన దినములు రెండు వందల యైదేండ్లు. తెరహు హారనులో మృతి బొందెను.**

**వచనము 31**. దేవుడు అబ్రాహామును **కల్దీయులు** ఉండే **ఊరును విడచి కనాను దేశమునకు** వెళ్ళమని ఈ వచనములు చెప్పకపోయినప్పటికీ, 15:7, నెహెమ్యా 9:7, మరియు అపొ. 7:2–4లో ఈ విధంగా చెప్పబడింది. ఈ దశలోనే రచయిత, తన చదువరులకు దేవుని యొక్క పిలుపు జరిగినదని తెలుసునని భావిస్తున్నాడు; లేనియెడల, తన కుటుంబమునకు ఊరులో ఉన్న తమ ఇంటిని విడచి తెలియని దేశమునకు సుదీర్ఘమైన మరియు కష్టముతో కూడుకున్న ప్రయాణము చేయవలసిన కారణము అబ్రాహామునకు సుస్పష్టంగా లేదు. ఆదికాండము 11:31 సూచిస్తుంది, దేవుడు తనకు చెప్పిన విధంగా అబ్రాహాము తన కుటుంబమును వెనుక వదలుటకు అనుమతించుటకు బదులు, తెరహు పెద్దగా అబ్రాము, లోతు మరియు శారాయిలను తీసుకొని కనాను లోనికి ప్రవేశించుటకు తన తండ్రి అధికారమును ప్రయోగించాడు.

కారణమేమైనను, కుటుంబము తమ పర్యాటనను వెంటనే పూర్తిచేయలేదు. వారు **బయలుదేరిహారను మట్టుకు వచ్చి అక్కడ నివసించిరి** అని వాక్యము చెప్తుంది. "హారాను" అనునది మెసొపొతమియకు వాయువ్య దిశగా ఉన్న యూఫ్రటీసు నదికి ఉపనది ప్రాంతములో ఉంది. ఊరు నుండి కనాను వెళ్ళే దారిలో అది మధ్యమార్గము కంటే కొంత దూరంలో ఉంది.

**వచనము 32**. ఆ కుటుంబము **హారానులో** చాలా సంవత్సరములుగా, అంటే 205వ సంవత్సరమున తెరహు మృతినొందిన సంవత్సరమువరకు, నివసించారు. అబ్రాహాము అప్పుడు కనాను వెళ్ళమని దేవుడిచ్చిన ఆజ్ఞకు విధేయుడయ్యాడు (12:1–3).

తెరహు యొక్క 205 సంవత్సరముల జీవిత కాలము ఒక కాలక్రమ సమస్యగా పరిగణించబడింది. 11:26లో ఉన్న ఈ మాటను కొందరు అబ్రాహాము పుట్టినప్పుడు తెరహు 70 సంవత్సరముల వయసు గలవాడని అర్థం

చేసుకున్నారు. ఈ లెక్క తెరహు మృతినొందిన తరువాత హారానుకు వెళ్ళినప్పుడు అబ్రాహాము వయసును 135గా తేలుస్తుంది. అయినను, 12:4 ప్రకారం అబ్రాహాము హారానును విడచి కనాను వెళ్ళినప్పుడు తన వయసు 75 అని సూచిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించుటకు అనేక ప్రతిపాదనలు ప్రతిపాదించబడియుండగా, ప్రసిద్ధమైన రెండు ప్రతిపాదనలను మాత్రమే ఇక్కడ చర్చిద్దాం.

మొదటి పరిష్కారము 11:32లో ఇవ్వబడిన తెరహు యొక్క వయస్సుకు సంబంధించినదిగా ఉంది. MT అనే అనువాదము అతని వయసు 205 అని చెప్తుండగా, సమరయుల పంచకాండము మాత్రము 145గా చెప్తుంది. తరువాత ప్రతులు అసలైన అనువాదాన్ని కలిగి ఉన్నాయని కొందరు పండితులు భావిస్తున్నారు. ఇది అనుసరించబడితే, తెరహు 70 సంవత్సరముల వయస్సులో ఉండగా అబ్రాహాము జన్మించాడు, మరియు తన తండ్రి 145 సంవత్సరాల ప్రాయంలో మరణించినప్పుడు అబ్రాహాము 75 సంవత్సరాల వయస్సు గలవాడు. ఈ పరిష్కారము సమస్యను పరిష్కరిస్తుంది, కాని సమరయుల పంచకాండము అసలైన అనువాదాన్ని భద్రపరచిందని చెప్పడం అనుమానాస్పదం. నిజానికి, దానిలో ఉన్న అనేక అంకెలు MT అనే అనువాదానికి వ్యత్యాసంగా ఉన్నాయి, కాబట్టి ఇది అబ్రాహాము పుట్టినప్పుడు తెరహు యొక్క వయస్సు విషయంలో అనుమానాస్పదంగానే ఉంది.

ఈ సమస్యకు అధిక అనువైన పరిష్కారము ఏమంటే అబ్రాహాము తెరహునకు ప్రథమ సంతానము కాదని భావించడం. వంశావళి క్రమంలో ఉన్న పేరుల వరుస అనునది పుట్టుక క్రమమును తెలుపవలసిన అవసరం లేదు. ప్రథమ సంతానము కంటే కూడా, మొదటిగా పేర్కొనబడిన మనుషునికి వేదాంత శాస్త్ర పరంగా కొంచెం ఎక్కువ ప్రాధాన్యత ఉండొచ్చు. కాబట్టి, 11:26కు అర్థము తెరహు బిడ్డలను కనడం తన 70వ యేట ప్రారంభించాడు—బహుశా మొదటిగా మరణించిన హారాను (11:28)— మరియు తన తండ్రి 130వ యేట వరకు కూడా అబ్రాహాము జన్మించలేదు. ఇది తెరహు మరణించినప్పుడు 205 సంవత్సరముల వాడిగా మరియు అబ్రాహాము హారానును విడచినప్పుడు 75 సంవత్సరములవాడిగా చేస్తుంది.

## అన్వయము

### బాబెలు గోపురము (11:1–9)

ఆదాము, హవ్వల అవిధేయతలను బట్టి లోకములో పాపము వ్యాపించింది, మరియు ఇది మొదటి కుటుంబములోనే నరహత్యలకు, దుష్టత్వమునకు,

జలప్రళయమునకు దారితీసి సృష్టికర్తకు దూరం చేసింది. ఇక్కడ జరిగిన సన్నివేశాల వరుస సృష్టికర్త నుండి దూరముగా నిరంతర కదలికను చూపిస్తుంది. మనుష్యుడు క్రమక్రమముగా తనకు తానే దైవస్వరూపాన్ని కోల్పోయాడు, బాబెలు గోపురము యొక్కనిర్మాణము ద్వారా గొప్ప నాటకీయ మార్పు సంతరించుకుంది. మానవుల అవినీతి ఇక ముందంజలో లేదు; దేవుని గూర్చి మానవుల యొక్క వక్రమైన ఆలోచన స్పష్టమాయెను. నోవాహు వారసులు అనేకమంది నైతికంగా, ఆత్మీయంగా పతనమయ్యారు—మతపరంగా మరియు దైవపరంగా నిరాశ్రయులైయ్యారు. దేవుని నిజమైన స్వభావము యొక్క వాస్తవిక అవగాహన అంతటిని వారు కోల్పోయారు. ఇప్పటి వరకు ఆదికాండము యొక్క వృత్తాంతము పాపమునకు, నైతిక పతనమునకు నాంది అయ్యింది. కాని బాబెలు గోపుర చరిత్ర దేవుని యొక్క పద్ధతిని వక్రీకరించడానికి ప్రాబల్యత చూపింది.

*కట్టువారియొక్క గర్వము.*

1. గోపురము కట్టువారి యొక్క గర్వము అను పాపముదేవుని వాక్య అవిధేయతకు కారణమయ్యింది (11:1, 2, 4). జలప్రళయం తరువాత కూడా నోవాహు వారసులు అదే భాష మాట్లాడిరి. తూర్పునకు ప్రయాణమై వారు షీనారులో నివాసము ఏర్పాటు చేసుకొని ఉండిరి (ప్రాచీన బబులోను ప్రాంతము). ఆ స్థలములో కలిసి ఆగుట ద్వారా, వారు ఐక్యతను సృష్టించుటకు ప్రయత్నించారు. "మీరు ఫలించి, అభివృద్ధి పొంది భూమిని నింపుడి" (9:1; చూడుము 9:7) అను దేవుని ఆజ్ఞపై వారు కలిసి నివశించుదము అని చేసిన తీర్మానము తిరుగుబాటుకు కారణం అయ్యింది. ఈ కారణము చేత వారు "భూమియందంతట చెదరిపోయే" (11:4) ప్రమాదములో ఉన్నామనియు, విభజన కలిగించే విత్తనము అప్పటికే వారి మధ్య ఉన్నవని వారు గ్రహించిరి. వారి వారి గర్వాన్ని బట్టి, వారు చెదరిపోయేటటువంటి పరిస్థితి ఉన్నపటికీ ఏ విదముచేతనైనను వారు కలిసి ఉండి దేవుని చిత్తాన్ని భంగపరచే ఉపాయాన్ని కనిపెట్టుటకు ఆలోచించిరి. ఇక్కడ నేర్చుకొనవలసిన పాఠం ఏమనగా—నిజమైన ఐక్యత అనేది దేవుని చిత్తానికి విధేయత చూపడంవలన కలుగుతుంది కాని తిరుగుబాటు వలన కాదు. సత్యమందు ప్రతిష్టించబడుటలోనే ప్రాధమిక ఐక్యత విభాగం ఇమిడి ఉంటుంది (యోహాను 17:17—21 చూడండి). జ్ఞాని చెప్పెను, "నరుని హృదయములో ఆలోచనలు అనేకములుగా పుట్టును యెహోవాయొక్క తీర్మానమే స్థిరము (సామెతలు 19:21).

2. జనుల గర్వాతిశయము వారి వాక్చాతుర్యము ద్వారా బలపరచబడు తుంది. వారు ఒక పట్టణమును, ఆకాశమునంటు శిఖరముగల ఒక గోపురమును కట్టుటను ప్రారంభించిరి. ఈ ప్రయత్నంలో అనేకమంది ప్రయాస గణనీయమైన సమయంలో అవసరం. యూఫ్రటీసు లోయలోని విలువైన మట్టిలో రాళ్లు లేనందువలన వారు ఇటుకలు చేయడానికి మట్టి, బాగుగా కాల్చుటకు గడ్డి

సమకూర్చిరి. అప్పుడు వారు కట్టుటకు పూనుకొనిరి (11:3, 4).

ఈ కట్టడను ప్రారంభిచుటకు నిమ్రోదు కారకుడై ఉండెను.ఎంచేతనగా అతడే "భూమిమీద పరాక్రమశాలి" మరియు బాబెలు ఆయన ప్రధమ రాజ్య పరిపాలన అని చదువుతాము (10:8, 10). బాబెల్ గోపురము కట్టుటలో నిమ్రోదు సఫలమైనప్పటికీ తరువాత 11:1–9 ప్రకారముగా వారు కట్టుటకు పడిన ప్రయాస విఫలమైనదని వారు చెదరిపోవుటవలన రుజువు అవుతుంది. నిమ్రోదు చేసిన ప్రారంభ కార్యములు దేవుడు దెబ్బతీసినప్పటికీ కొంత కాలమునకు అతడు తిరిగివచ్చి బబులోను మరియు మెసొపొతమియాలోని కొన్ని పట్టణములను నిర్మించుటలో సఫలీకృతుడయ్యాడు. మొదటి పేరు, ప్రఖ్యాతులు లేని పట్టణమైన బాబెలు లేక బబులోను క్రీ.పూ. ఏడవ శతాబ్దంలో నేబుకద్నేజరురాజు ద్వార నిర్మించబడినది. ప్రాచీన పశ్చిమ ఆసియాను జయించినవారిగా బబులోనీయులు ఈ పట్టణమును నిజమైన దేవునిపై తిరుగుబాటుకు, అబద్ధ దేవతల ఆరాధనకు సింహాసనముగాను స్థాపించెను (దాని. 3; 4).

3. కట్టే వారి గర్వం వారి సొంత మహిమకు మరియు కీర్తికి దారి తీసింది. వారు "పేరు" సంపాదించుకోవాలని అనుకున్నారు (11:4). వారు కట్టే గోపురం ఎత్తైన స్థలంలో ఉంటే వరద బారిన పడకుండా ఉండవచ్చని కొందరు తలంచారు. ఆ తలంపును ఆలోచిస్తే వారు ఖచ్చితంగా గోపురమును సమతల భూమి కంటే కొండమీద కట్టేవారు. మరికొందరు, ఆ గోపురం శత్రువుల బారినుండి కాపాడగలదని భావించిరి. తరువాత గోపురము చుట్టూ బలమైన గోడలు ఉండుటను బట్టి తుపాకులు, భయంకరమైన బాంబుల బారినుండి పట్టణము నాశనము కాకుండ కాపాడబడుతుంది. అయితే, వారు యోచించిన ఉద్దేశ్య ప్రకారం వారు కట్టే గోపురం అందరు కలిసి బలంగా ఉండడానికి, భవిష్యత్తులో శత్రువులు భయపెట్టకుండా ఉండటానికి సహాయపడుతుంది అనుకున్నారు. చివరకు వారు పడిన ప్రయాస అంతా వ్యర్థమైనది, మరియు వారు భులోకమంతా చెదరిపోయిరి.

మొదట ఈ కథను చదవవలసియున్న ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన పాఠం స్పష్టంగా ఉంది: వారు కలసి ఒక దేశంగా ఉండుటకు, తమ దేవుని యెడల విధేయత కలిగి ఉండాలి, అవిధేయులు కాకూడదు. ఇశ్రాయేలీయులు యెహోవాకు విశ్వాసఘాతకులుగా ఉంటే వారికి శాపనిబంధన వస్తుందని మోషే హెచ్చరించాడు. ఈ శాపము వలన వారు శత్రువు చేతిలో ఓడిపోవుట, వాగ్దాన దేశమును కోల్పోవుట మరియు భూమి యొక్క ఈ కొన నుండి ఆ కొన వరకు చెదరిపోవుట జరుగుతుంది (ద్వితీ. 28:15–68). తదుపరి ఇశ్రాయేలీయులకు తెగులు వలె పట్టిన సమస్య, బాబెలు గోపురము యొక్క పతనమునకు కారణమైన సమస్య ఒక్కటే– అది గర్వము. జ్ఞాని వ్రాసెను: "నాశనమునకు ముందు గర్వము నడచును, పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును" (సామెతలు 16:18; 18:12 చూడుము). యేసు ఇదే సత్యమును బోధించెను:

“తన్నుతాను హెచ్చించు కొనువాడు తగ్గింపబడును, తన్నుతాను తగ్గించు కొనువాడు హెచ్చింపబడును” (మత్తయి 23:12).

ఈ సూత్రము కేవలము వ్యక్తిగతంగా మాత్రమే కాదు, పట్టణములకు, దేశాలకు కూడా వర్తిస్తుంది. మనం నివసించే లోకము సమూహాలు సమూహాలుగా, దగ్గర దగ్గరగా ఒకే పెద్ద పట్టణంలో కలసి ఉంటున్నాము, అయినా మనం ఒంటరిగా లేము. మనకున్న చింతలు, వేరుగా ఉండాలి అనే తలంపులు, ఒంటరిగా ఉండాలనే ఆశలు మనకు వ్యక్తిగత గుర్తింపు లేకుండా చేస్తుంది. ఈ వ్యక్తిగత గుర్తింపు తెచ్చుకొనుటకు, ధైర్యంతో కూడిన సాహస కార్యాలు లేక గంటలు గంటలు కష్టపడి పనిచేయుటకు దారి తీస్తుంది. మంచి పేరు పొందుకొనుటకుఅనేక అవహీనమైన కార్యములు చేయుటకు దారులు వెదకుచున్నారు. న్యాయబద్ధంగా అయినా అన్యాయంగానైనా సొంత మహిమ పొందుటకు అపాయకర జీవన పరిస్థితిని కూడ లెక్కచేయడం లేదు. వారి జీవితంలో ఉన్న ఒంటరితనం, చేదు అనుభవం మరియు శూన్యం నిజమైన భద్రత లేనందువలన వారు సాధించిన మహిమ వెంటనే అంతరించిపోతుంది. వెస్ట్మిన్స్టర్ విశ్వాసపు ఒప్పుకోలు ఇలా చెబుతుంది, “దేవునిని మహిమపరచి ఆయనలో ఎల్లప్పుడు ఆనందించడమే మనిషికి ముఖ్యమైన ముగింపు.”[19] ఎంతకాలం అయితే దేశప్రజలు స్వమహిమను వెదకుతారో వారు అర్థరహిత అభద్రతను పొంది జీవిత క్రమంగా వారి ఉనికి కోల్పోతారు.

*వారి తిరుగుబాటుకు దేవుని జవాబు.*

1. మానవుని గర్వపు తిరుగుబాటు చర్యలకు, దేవుడిచ్చిన గట్టి ప్రత్యుత్తరము. పాపంతో నిండిన బాబెలు ప్రజల దురహంకారము గల కార్యాలను దేవుడు కనిపెట్టాడు (11:5). “యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగివచ్చెను” అను కధనము సమకూర్చు భాషను ఉపయోగించి, మానవుల ఆలోచనలు మరియు భావముల యొక్క విధములను దృష్టిలో ఉంచుకొని దేవుడు చేసిన కార్యములను చూపుతుంది. మానవ విషయంలో పాలుపంచుకొనుటకు దేవుడు యొక్క ఆశక్తిని చూపు ఈ రచనా శైలిని ఆయన జోక్యమును నాటకీయ పరంగా చూపించుటకు ఉపయోగించబడెను. దేవుడు వాని పనిని చూడడానికి దిగివచ్చును అనే చిత్రాన్ని బట్టి వారి కార్యములు దేవుడు ముందుగానే ఎరిగి ఉన్నాడు అని తెలుస్తుంది. వాని పనిని పరీక్షించుటకు దేవుడు అక్షరార్థముగా రాలేదు. ఇదే తిరుగుబాటుని గూర్చి వేరొక వాక్యభాగం నొక్కి చెప్పుచున్నది. “ఆకాశమందు ఆసీనుడగువాడు నవ్వుచున్నాడు ప్రభువు వారిని చూచి అపహసించుచున్నాడు” అని కీర్తనలు 2:4 చెప్పబడింది. మరో విధంగా వ్రాస్తూ, దేవుడు ఆదాము మరియు హవ్వ ఎక్కడ ఉన్నారో ఏమి చేస్తున్నారో వారి పాపమును గూర్చి ప్రశ్నించకమునుపే ఖచ్చితంగా యెరిగియున్న రీతిగానే మానవుని ప్రణాళికలను మరియు కార్యములను

యెరిగియున్నాడు (3:9, 13). హేబెలును గూర్చి కయీనును ప్రశ్నించినప్పుడు ఇదే సత్యం పరిగణలోకి వస్తుంది (4:9, 10). అదే విధంగా, బాబెలు ప్రజలను ప్రేరేపించినటువంటి దురహంకారములను మరియు ప్రణాళికలను ఆయన ఎరిగి ఉన్నాడు (కీర్తనలు 139:1–6).

2. దేవుడు వారి ప్రమాదకర స్వధర్మ ఐక్య కార్యములను యెరిగి ఉన్నాడు (11:6, 7). దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుటకు వారు కలిసి నివసించిన యెడల, అధికార తప్పుడు సంకేతాన్ని వృద్ధిచేసుకుని దేవునికి అవిధేయులుగా, గొప్ప తిరుగుబాటు కార్యాలు చేయువారిగా ఎదుగుతారు. ఆకాశాన్ని అంటే గోపురమును కట్టడం వలన బాబెలు ప్రజలు పరలోక ద్వారాలను కదిలించాలనుకున్నారు. వారు ఇప్పటికి కూడా దేవుడిచ్చిన సరిహద్దులు దాటుటకు ప్రయత్నం చేస్తున్నారు, వారికి చెందనివి కూడా పొందుటకు చూస్తూ, దేవుడు పెట్టిన పరిధులను అంగీకరించలేదు. వారు సమాజముగా కూడి, పరిశుద్ధతను తిరస్కరించి, ఆకాశమునకు భూమికి ఉన్న అడ్డును తొలగించి దేవుని అధిగమించాలని చూస్తున్నారు.

గొప్ప పాపంలో ఉన్న బాబేలు ప్రజలు మరియు ఈ కాలంలోని అనేకమంది మనుష్యులు దేవునిని దేవునిగా గుర్తించడంలో విఫలమయ్యారు. బలహీనంగా, పాపులుగా ఉన్న మానవ ప్రజలు కొన్నిసార్లు వ్యక్తిగతంగా మరియు సామూహికంగా దేవుని కలవడానికి ప్రయత్నం లేదా ఆయన స్థానాన్ని ఆక్రమించాలని చూస్తున్నారు. ఏదేనుతోటలో పాపము చేసిన సమయము నుండి దైవత్వమును పట్టుకోవాలని ప్రయత్నించుట మానవుడు ఎదుర్కొను గొప్ప శోధన.

పాపమునకు మూలం గర్వం, అది తిరుగుబాటుకు దారి తీస్తుంది; ఆఖరుగా అది దేవుని నాయకత్వాన్ని దిక్కరిస్తుంది. గర్వం అనేది దేవునికి వేరుగా మానవ స్వపరిపాలనా విధానాన్ని పటిష్టపరుస్తుంది. ఆకాశాన్ని భూమిని సృష్టించిన సృష్టికర్తయైన దేవునికి విధేయులు కాకుండా చేస్తుంది. బాబెలు గోపుర శిల్ప నిర్మాణ సంబంధమైన సాధన మానవుని యొక్క గొప్పదనాన్ని నిరూపిస్తుంది. గోపురం నిర్మించుటలో, ఈ సఫలీకృత కార్యము వారి గమ్యం నిర్ణయించుటలో అభద్రతా ఆలోచనకు దారి తీసింది.

ఈ విధంగానే, ఈ కాల ప్రజలు సైనిక దళాలపై, శాస్త్రీయ పరిజ్ఞానంపై మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడుతున్నారు. ఈ క్రమములో దేవునికి వేరుగా వారు శాంతిని, భద్రతను మరియు దీర్ఘాయువును పొంద ఆశిస్తున్నారు. ఈ ఆధునిక అభివృద్ధిని బట్టి అనేక జీవిత విషయములలో కృతజ్ఞులమై ఉండవచ్చును. అయినప్పటికీ, ఇవన్నీ మనలను తప్పుత్రోవలో నడిపించే సొంత దేవుళ్లుగా కాకుండా మనం జాగ్రత్తపడాలి. మానవుడు సొంత తెలివిని బట్టి పరలోకము చేరలేదు. ఒక వ్యక్తి ఎంత ఎక్కువగా దేవునిలా ఉండాలని ప్రయత్నిస్తాడో, అంత ఎక్కువగా సాతానువలె అవుతున్నాడు.

3. దేవుని తీర్పు బాబెలు ప్రజలపై వచ్చినది. వారి తిరుగుబాటులో కూడిన ఐక్య ప్రయాసను, భాషా విధానాన్ని తారుమారు చేసి "భూమియందంతట చెదరగొట్టెను" (11:7–9). అయినప్పటికీ, ఈ సంఘటనలో దేవుని కృప కూడా విశదపరచబడుతుంది. ప్రాచీన కాలములో ఆదాము, హవ్వ, కయీనుల మీద ఉన్న కృప వలెనే బాబెలు గోపుర సంఘటనలో కూడా తీర్పుకు బదులు దేవుని కృపను చూడగలము. "పాపమువలన వచ్చు జీతము మరణము" (రోమా. 6:23; ఆదికాండము 2:17 చూడుము), అయినప్పటికీ, దేవుడు చరిత్ర అంతటిలో జనులకు అనేక సంవత్సరాలు ఆయువునిచ్చి వారు మారుమనస్సు పొందుటకు అనేక అవకాశములు కల్పించెను. దేవుడు తన సొంత పోలికలో సృజించిన ప్రజలు నాశనము కాకూడదని ఈ లోకములో వ్యక్తిగతంగా శరీరంలో జీవిస్తుండగా లెక్కలు ముగించక, పాపుల విషయంలో దీర్ఘశాంతముగలవాడై మారుమనస్సు పొందుటకు పిలుపునిస్తున్నాడు (2 పేతురు 3:9–13).

పురాతన బాబెలు ప్రజలు తనకు ప్రత్యుత్తరమియ్యవలెనని దేవుడు వారిని బలవంతము చేయలేదు మరియు ఈ రోజు కూడా ప్రజలు తనకు విధేయులుకావాలని ఎవరినీ దేవుడు బలవంతం చేయట్లేదు. బైబిల్ అంతటిలో విజయవంతమైన సందేశం ఏమిటంటే దేవుడు పాపులను ప్రేమిస్తున్నాడు. పాపులను రక్షించాలనే కోరుచున్నాడు కానీ నాశనం చేయాలని కాదు. అసమానమైన దైవ ప్రేమ అనేది యేసుక్రీస్తులో వెల్లడిపరచబడినది (యోహాను 3:16–22; 5:24–29). "తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథీ. 5:10) అని పౌలు చెప్పినప్పటికినీ, ప్రధమంగా దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు మనుష్యులను ప్రేరేపిస్తుందని పౌలు రూఢీ పరచెను (రోమా 2:4–8).

---

సూచనలు

[1]*The Creation Epic* 6.52, 54, 58, 75. [2]సుమేరియన్ కథను "ఎన్మేర్కర్ అండ్ ద లార్డ్ ఆఫ్ అరట్ట" అని పిలుస్తారు. ఈ వాక్య అనువాదం కొరకు చుడండి William W. Hallo, ed., *The Context of Scripture* (Boston: Brill, 2003), 1:547–50. [3]Gordon J. Wenham, *Genesis 1–15*, Word Biblical Commentary, vol. 1 (Waco, Tex.: Word Books, 1987), 236–37. [4]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 869. [5]10:10; 11:2, 9; యెషయా 11:11; దాని. 1:2; జెకర్యా 5:11 చూడుము. LXXలో "షినార్" అనునది "బబులోను" అని యెషయా 11:11లో మరియు బబులోను భూమి అని జెకర్యా 5:11లో భాషాంతరము చేయబడినది. [6]Herodotus

*Histories* 1.181. [7]"See Genesis 6:4, "ప్రఖ్యాతిగాంచిన పురుషులు" అక్షరార్థకంగా "పేరునొందిన పురుషులు", అని దుష్కార్యము మరియు హింసలు చేసేవారిగా వీరికి పేరు (ప్రతిష్ట) ఉంది (6:5, 11). ఈ వ్యక్తీకరణలో ప్రసిద్ధి చెందుతున్నారు అనే ఆలోచన వస్తుంది, కాని మంచిగా వాడబడిందా లేదా చెడ్డగా వాడబడిందా అనేది మాత్రం ఉద్దేశం మరియు పనుల మీద ఆధారపడి ఉంది (2 సమూ. 8:13; నెహెమ్యా 9:10; యిర్మీయా 32:20). ఆదికాండము 6:4లో అభిప్రాయము స్పష్టంగా దేవుని చిత్తానికి విరుద్ధంగా ఉంది. [8]Jeffrey S. Rogers, "Babel, Tower of," in *Eerdmans Dictionary of the Bible*, ed. David Noel Freedman (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2000), 138. [9]David F. Payne, "Babel, Tower of," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 1:382. [10]11వ అధ్యాయము నోవాహు పేరు కలిగి లేదు; అయినప్పటికీ, మత్తయి యెకొనియాని (యెహోయాకీము) రెండుసార్లు లెక్కించినప్పుడు:మొదటి కాలం చివరలో మరియు రెండవ కాలం మొదట్లో ఈ పద్ధతిని వాడెను (మత్తయి 1:11–12).

[11]లూకా 3:34–38లో, ఆదాము నుండి అబ్రాహాము వరకు ఇరవైఒక్క తరాలు ఉన్నవని జాబితాలో చెప్పబడింది. ఎందుకంటే, వంశాలు ఎల్లప్పుడు ఒకేవిధంగా లెక్కించబడేవి కావు. తరచుగా ఖాళీలతో ఎంపిక చేసుకొనబడేవి, తక్కువ ప్రాముఖ్యం గల పేర్లు తొలగింపబడేవి. [12]Kenneth A. Mathews, *Genesis 1–11:26*, The New American Commentary, vol. 1A (Nashville: Broadman & Holman Publishers, 1996), 488లో వంశావళి పటము చూడుము. [13]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 200. [14]Brown, Driver, and Briggs, 974. [15]Richard S. Hess, "Serug," in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 5:1117–18. [16]Yoshitaka Kobayashi, "Haran," in *The Anchor Bible Dictionary*, 3:58. [17]John H. Walton, "Genesis," in *Zondervan Illustrated Bible Backgrounds Commentary*, vol. 1*, Genesis, Exodus, Leviticus, Numbers, Deuteronomy*, ed. John H. Walton (Grand Rapids, Mich.: Zondervan, 2009), 61–63లో ఊరులో ఉన్న జిగ్గురట్ చిత్రము మరియు బబులోనులోనున్న జిగ్గురట్ యొక్క పునర్నిర్మాణ చిత్రాలను చూడుము. [18]Wenham, 273. *[19]The Westminster Confession of Faith*, with Introduction and Notes by John Macpherson (Edinburgh: T. & T. Clark, 1881), 123.